బీసీలు శాసించాలి..

'కాసాని'ని గెలిపించాలి

అగ్రకులాలు ఎదగడానికి బీసీల్లో ఉన్న అనైక్యతే కారణం

ఇకనైనా కళ్లు తెరవకపోతే భావితరాలకు అన్యాయం చేసినట్లవు తుందంటున్న బీసీ నేతలు



బీసీలు అత్యధిక సంఖ్యా బలం కలిగి ఉండి కూడా నేటికీ దేహీ అనే స్థితిలో ఉండడం బాధాకరమని బీసీ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యధిక బీసీలు ఉన్న చోట కూడా అగ్రకులాల వారు గెలుస్తూ వస్తున్నారని, బీసీల అనైక్యతే దీనికి కారణమని వారు చెబుతున్నారు. బీసీలు ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి ఎదగాలని వారు పిలుపునిస్తున్నారు. ఈ ఎన్నికల్లోనే బీసీ బిడ్డ కాసానిని గెలిపించి బీసీల సత్తాను చూపిద్దామని పేర్కొంటున్నారు. కాంగ్రెస్ వంటి పార్టీలు ప్రతి ఎన్నికల్లో చెబుతున్న మాయ మాటలను నమ్మి బీసీలు మోసపోతుండడంతో స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా.. రాజ్యాధికారం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితి నెలకొన్నదని బీసీ సంఘాల నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అగ్రవర్ణాల పార్టీలు, నేతలకు తలొగ్గినంత కాలం బీసీలకు న్యాయం జరగదనే విషయాన్ని గుర్తెరగాలని సూచిస్తున్నారు. ఇప్పటికైనా కళ్లు తెరిస్తే.. రానున్న తరాలకు న్యాయం జరుగుతుందని పేర్కొంటున్నారు. కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుతోనే ఇందుకు నాంది పలుకుదామని స్పష్టం చేస్తున్నారు.

- రంగారెడ్డి, ఏప్రిల్ 30 (నమస్తే తెలంగాణ)

చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చాటుదాం

చేవెళ్ల గడ్డపై బీసీల సత్తా చాటుదాం. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ చేవెళ్ల ఎంపీ అభ్యర్థిగా బీసీ నేత కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ కేటాయించడం సంతోషకరం. జనాభాలో అత్యధికంగా ఉన్న బీసీలంతా పార్టీలకతీతంగా ఏకతాటిపైకి వచ్చి బీసీ నేతను భారీ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపిద్దాం. తెలంగాణ గొంతుక వినిపించాలంటే కాసానికి అండగా నిలువాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.

- గుత్తి రామస్వామి, తిమ్మారెడ్డిగూడ, షాబాద్

కాసాని గెలుపు ఖాయం

చేవెళ్ల ఎంపీగా కాసాని జ్ఞానేశ్వర్ గెలుపొందడం ఖాయం. ఒక బీసీ నాయకుడికి అవకాశం వచ్చినప్పుడు మనమందరం ఒకసారి ఆలోచించి ఓట్లు మన నాయకుడికి వేసి గెలిపించుకుందాం. రంగారెడ్డిజిల్లా జడ్పీ చైర్మన్‌గా, ఎమ్మెల్సీగా ఎన్నో అభివృద్ధి పనులు చేసిన కాసానికి ఈ ప్రాంతంపై మంచి పట్టుంది. అలాంటి నాయకుడు ఎంపీగా గెలిస్తే చేవెళ్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుంది.

- విఠలయ్య, ప్రజా చైతన్యసమితి షాబాద్ మండల కార్యదర్శి

కుర్మ సంఘం మద్దతు కాసానికే..

చేవెళ్ల పార్లమెంటు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌కు కుర్మ సంఘం సంపూర్ణ మద్దతు ఇస్తుంది. కుర్మ సంఘం ఆధ్వర్యంలో కాసాని గెలుపు కోసం కృషి చేస్తాం. బీఆర్ఎస్ పార్టీ ద్వారానే కుల సంఘాలకు న్యాయం జరుగుతుంది. కుల వృత్తులు, చేతి వృత్తులు కుప్పకూలిన సమయంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆ వృత్తులకు జీవం పోశారు.

- కర్రి వెంకటేశ్, కుర్మ సంఘం నాయకుడు, బాలాపూర్ మండలం

బీసీలు ఐక్యం కావాలి

చేవెళ్ల ఎంపీ ఎన్నిక సంపన్నులు, సామాన్యులకు మధ్య జరుగుతున్న పోటీ. బీసీలు ఒక్కటి కావలసిన సమయం ఇది. చలి చీమలు ఏకమై సర్పాలను చంపినట్టు సామాన్యులు ఏకమై సంపన్నులను సమాధి చేయాలి. బీసీల పట్ల చులకన భావంతో మాట్లాడుతున్న వారి నోరు మూతపడాలంటే బీసీలు ఐక్యం కావాలి. అహంకారపరులకు గుణపాఠం చెప్పాలి.

- వి మురళీనాయి, బ్రాహ్మణ సంఘం నాయకుడు

బీసీ బిడ్డను గెలిపించుకుందాం

ఎన్నో ఏండ్లుగా బీసీలను ఓటు బ్యాంకుగానే వాడుకుంటున్నారు. తక్కువ జనాభా కలిగిన కులాలు రాజ్యాధికారం చేపడుతున్నాయి. బీసీల్లో నాయకులు రాజకీయాల్లో ఎదగలేకపోతున్నారు. కాంగ్రెస్, బీజేపీలు బీసీ అభ్యర్థికి అవకాశం ఇవ్వకుండా బీసీలను అవమానపరుస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ బీసీ బిడ్డ జ్ఞానేశ్వర్‌కు ఎంపీ అవకాశం కల్పించడం చాలా సంతోషం.

- రాఘవేంద్ర, కురుమ సంఘం యూత్ ఉపాధ్యక్షుడు, వికారాబాద్ జిల్లా

ఓటు బ్యాంకుగా వాడుకునేవారికి బుద్ధి చెప్పాలి

బీసీ సామాజిక వర్గానికి చెందిన కాసాని జ్ఞానేశ్వరను అఖండ మెజార్టీతో గెలిపించుకొని బీసీల ఐక్యతను ఢిల్లీలో చాటిచెప్పాలి. మన ఐక్యతను కోల్పోతే ఎదుటివారి ముందు చులకన అవుతాం. ఈసారి కచ్చితంగా కాసానిని రాజకీయాలకు అతీతంగా గెలిపించుకోవాలి. లేదంటే అగ్రవర్గాల నేతల విమర్శలను చవిచూడాల్సిన పరిస్థితులు ఎల్లప్పుడూ ఉంటాయి.

- గోవింద్‌రాజ్‌గౌడ్, ధారూరు

కాసాని జ్ఞానేశ్వర్‌కు ఒక అవకాశం ఇవ్వాలి

బీసీ నాయకుడిగా సుదీర్ఘ అనుభవం ఉన్న కాసాని జ్ఞానేశ్వర్‌కు ఒక అవకాశం ఇవ్వాలి. బీసీలను విస్మరించే పార్టీలకు తగిన గుణపాఠం చెప్పి బీసీల ఐక్యతను చాటిచెప్పాలి. ఇందుకు ఇంతకు మించిన మంచి సమయం ఉండదు. బీసీలందరూ ఏకతాటిపైకి వచ్చి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థిని గెలిపించుకోవాలి. బీసీల ఐక్యతను చాటిచెప్పి బీసీ కులాల గొంతును ఎలుగెత్తి చాటాలి.

- సతీష్ ముదిరాజ్, రాయదుర్గం ముదిరాజ్ సంఘం నాయకుడు

బీసీల ఐక్యతను చాటిచెప్పాలి

సామాజిక చైతన్యం దిశగా మనందరం అడుగులు వేయాలి. చాలాకాలంగా బీసీ కులాల అభివృద్ధికి పోరాడుతున్న కాసాని జ్ఞానేశ్వర్ లాంటి నాయకులకు ఓటేసి సామాజికంగా బీసీల ఐక్యతను చాటిచెప్పాలి. పార్లమెంట్‌లో బీసీల పక్షాన నిలబడి మనందరి సమస్యలపై పోరాడేందుకు ఇలాంటి బీసీ నాయకుడు ఎంతో అవసరం. బీసీలందరూ కారు గుర్తుకు ఓటువేసి జ్ఞానేశ్వర్‌ను గెలిపించుకోవాలి.

- మునీశ్వర్‌గౌడ్, కొండాపూర్

రాజకీయాలకతీతంగా కాసానికి ఓటెయ్యాలి

రాజకీయాలకతీతంగా కాసాని జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకుంటాం. ఈ ఎన్నికల్లో ప్రతి ఓటరు కూడా బీసీ నాయకుడు జ్ఞానేశ్వర్‌కు ఓటు వేసేలా ప్రచారం చేస్తాం. బీసీ అభ్యర్థిని గెలిపించుకునేందుకు ఓటర్లలో చైతన్యం తెస్తాం. పార్టీలకతీతంగా ప్రతి ఓటరు ఆలోచించి బీసీ అభ్యర్థి కాసానికి ఓటు వేసి గెలిపించాలి.

- బుద్దోలు బాలమణి, మణికొండ

కాసాని గెలుపునకు మహిళలను ఏకం చేస్తాం

చేవెళ్ల ఎంపీ బీసీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌కు టికెట్ లభించడం హర్షణీయం. మహిళలందరిని ఏకం చేసి బీసీ నాయకుడి గెలుపు కోసం కృషి చేస్తాం. మొదటి సారిగా బీసీ అభ్యర్థి బరిలో ఉండటం బీసీల అదృష్టంగా భావించి ఓటు వేయాలి. కాసాని గెలుపుతో బీసీల ఐక్యత పెరుగుతుంది. రంగారెడ్డి జిల్లాపై ఆయనకు ఎంతో అవగాహన ఉన్నది.

- శైలజ, మణికొండ

బీసీ నాయకుడు జ్ఞానేశ్వర్ గెలుపు ఖాయం

బీఆర్ఎస్ తరపున ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బీసీ నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపు ఖాయం. ప్రస్తుతం ఇతర పార్టీల్లో ఎంపీగా పోటీ చేస్తున్న రంజిత్‌రెడ్డి, విశ్వేశ్వర్‌రెడ్డి గతంలో కేసీఆర్ ఇచ్చిన బీ ఫారంల ద్వారా గెలిచి పదవులు అనుభవించారు. కాసాని ఉమ్మడి రాష్ట్రంలోనే మంచి పేరున్న బీసీ వర్గానికి చెందిన నాయకుడు.

- పాండుముదిరాజ్, చింతల్‌పల్లి, పూడూరు మండలం

బీఆర్ఎస్ గెలుపును ఎవరూ ఆపలేరు

చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు ఖాయం. 96 కులాలకు న్యాయం చేయాలనే సంకల్పంతో పేదల సంక్షేమమే ధ్యేయంగా కాసాని పని చేశారు. బీసీ నేతకు వచ్చిన అవకాశాన్ని బడుగు, బలహీనవర్గాల నాయకులు సద్వినియోగం చేసుకుంటారు. ప్రజా సేవయే పరమార్థంగా భావించిన కాసానికి భారీ మెజార్టీ రావడం ఖాయం.

- శకుంతల దేశ్‌పాండే, గౌతాపూర్, తాండూరు

బీసీల ఐక్యతను చాటుతాం

ఈ ఎన్నికల్లో బీసీల ఐక్యతను చాటుతాం. బీఆర్ఎస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి కాసానిని గెలిపించి మా సత్తా చాటుతాం. వచ్చిన అవకాశాన్ని బడుగులు వదులుకోరు. ప్రజ సేవ కోసం అహర్నిశలు కృషి చేసే, మహా నాయకుడు జ్ఞానేశ్వర్ ముదిరాజ్. పార్టీతోపాటు నియోజకర్గంలోని ముదిరాజ్ బిడ్డలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నారు.

- లక్ష్మణ్ ముదిరాజ్, కరణ్‌కోట, తాండూరు

బీసీల ఐక్యతకు కృషి చేసిన నాయకుడు జ్ఞానేశ్వర్

ఉమ్మడి రాష్ట్రంలోనే బీసీలను ఐక్యత చేసిన నాయకుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్. ప్రస్తుతం ఇతర పార్టీలు రెడ్డి సామాజిక వర్గాలకు టికెట్లు ఇవ్వగా, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మాత్రం మా బీసీ వర్గానికి చెందిన నాయకుడికి టికెట్ ఇచ్చారు. దీంతో ఈ ఎన్నికల్లో బీసీలందరం ఏకమై రెడ్డి సామాజిక వర్గాన్ని ఓడించి జ్ఞానేశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు కానుకగా ఇచ్చి మా ఐక్యతను చాటుతాం.

- అజహరుద్దీన్, చన్గోముల్ పూడూరు మండలం

పజ్జన్న గెలుపే ధ్యేయంగా..

బీఆర్ఎస్ శ్రేణుల ముమ్మర ప్రచారం..

ఎర్రగడ్డ, ఏప్రిల్ 30: సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి పద్మారావుగౌడ్ గెలుపే ధ్యేయంగా గులాబీ శ్రేణులు ప్రచారంలో దూసుకు వెళ్తున్నారు. జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ సూచన మేరకు బీఆర్ఎస్ నాయకు లు, కార్యకర్తలు ప్రచారాన్ని ఉధృతం చేశారు. మంగళ వారం బోరబండ డివిజన్, మధురానగర్‌లో జరిగిన ఇంటింటి ప్రచారానికి మంచి స్పందన లభించింది. మైనార్టీలు సహా బస్తీవాసులందరూ పజ్జన్నను గెలిపించు కుంటామని చెప్పారు. మధురానగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆనంద్‌కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ఇంటింటి ప్రచారంలో బస్తీలో జరిగిన అభివృద్ధి వివరించి.. పజ్జన్నకు ఓటు వేయాలని కోరారు. ప్రచారంలో నాయకు లు నర్సింహాగౌడ్, ఫక్రుద్దీన్, కృష్ణారెడ్డి, తిరుపతయ్య, సందీప్, అభిషేక్, మాజిద్, హనీఫ్, నసీరుద్దీన్, యూ నుస్, షబ్బీర్, బాబు, జాఫర్, జుహూర్ పాల్గొన్నారు.

బోరబండ మధురానగర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నేత ఆనంద్‌కుమార్, తదితరులు

బీఆర్ఎస్‌లో చేరిక..

బంజారాహిల్స్, ఏప్రిల్ 30: బంజారాహిల్స్ డివిజన్‌కు చెందిన పలు పార్టీల కార్యకర్తలు బీఆర్ఎస్‌లో చేరారు. ఖైరతాబాద్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి, పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి విప్లవ్‌కుమార్ సమక్షంలో వీరంతా పార్టీలో చేరగా గులాబీ కండువాలు కప్పి స్వాగతం పలికారు. అనంతరం పార్టీ ముఖ్యనా యకులు, కార్యకర్తలతో తెలంగాణ భవన్‌లో సమీక్షా సమావేశం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారం, బూత్ కమిటీల ఏర్పాటుపై చర్చించారు. పార్టీ అభ్యర్థి పద్మారావుగౌడ్ విజయం ఖాయమన్నారు.



ఉద్యోగుల పదవీ విరమణ.. సత్కారం

పీజేటీఎస్ఏయూ రిజిస్ట్రార్ డా.వెంకటరమణ..

వ్యవసాయ యూనివర్సిటీ, ఏప్రిల్ 30: తాను నమ్మిన వృత్తిని గౌరవిస్తూ ,తగు న్యాయం చేసినవారికి సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని ప్రొ. జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ డా. వెంకటరమణ అన్నారు. మంగళవారం ఆయన పదవీ విరమణ పొందారు.ఈ సందర్భంగా పలువురు విశ్వవిద్యాలయం అధికారులు, శాస్త్రవేత్తలు , బోధన , బోధనేతర సిబ్బంది వెంకటరమణను సత్కరించి.. ఆయన విశ్వవిద్యాలయానికి అందించిన సేవలను కొనియాడారు . అలాగే.. ఉద్యోగ విరమణ చేసిన ఇంజినీరింగ్ విభాగం సూపరింటెండెంట్ కె. శ్రీనివాస్, ఆఫీస్ సబార్డినేట్ కె. సామయ్యలను సత్కరించారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు , బోధన, బోధనేతర, సిబ్బంది. పాల్గొన్నారు.

ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా రఘురామిరెడ్డి ..

పీజేటీఎస్ఏయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్‌గా పీజేటీఎస్ఏయూ పరిశోధనా సంచాలకులుగా ఉన్న డా. పి.రఘురామిరెడ్డిని నియమిస్తూ ఉపకులపతి డా.రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు.

● ఖైరతాబాద్, ఏప్రిల్ 30 : నిమ్స్ దవాఖానలో సేవలందించిన పలువురు ఉద్యోగులు మంగళవారం పదవీ విరమణ పొందారు. ఈ సందర్భంగా దవాఖానలోని ఆడిటోరియంలో వారిని నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప, వైద్య సిబ్బంది సత్కరించారు. పదవీ విరమణ పొందిన వారిలో నాల్గవ తరగతి ఉద్యోగి విమల, సీనియర్ పర్సనల్ సెక్రటరీ డేవిడ్ రాజు, సీనియర్ సెక్రటరియల్ అసిస్టెంట్లు టీవీఎస్ఆర్‌కే శర్మ, టి. విజయలక్ష్మి, హెడ్‌నర్సు అరుణ పవలూరి, పార్వతి చిలుపూరి, షేక్ బషీర్ అహ్మద్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో నిమ్స్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ శాంతివీర్, డాక్టర్ తేజా, డాక్టర్ నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

● మణికొండ, ఏప్రిల్ 30: ఇబ్రహీంబాగ్‌లోని విద్యుత్ కార్యాలయంలో ఎంఆర్‌టీలో లైన్‌మెన్‌గా పనిచేస్తున్న సి.శ్యామ్‌రావు పదవీ విరమణ పొందారు. ఈకార్యక్రమానికి సర్కిల్ ఎంఆర్పీ డివిజన్ డివిజనల్ ఇంజినీర్ సుబ్బారెడ్డి , డీఈ సుబ్బారావు, కంపెనీ 1104 యూనిట్ అదనపు సెక్రటరీ ఎం.భాస్కర్‌రెడ్డి, సభ్యులు, ఉద్యోగులు పాల్గొని సి.శ్యామ్‌రావును సత్కరించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘం నాయకులు రత్నం, పరబ్రహ్మమూర్తి, జూనియర్ అకౌంట్స్ ఆఫీసర్ హరీశ్‌కుమార్, గౌస్, సిబ్బంది బాబు రావు పాల్గొన్నారు.

పోస్టల్ బ్యాలెట్ పకడ్బందీగా చేపట్టాలి..

జూబ్లీహిల్స్,ఏప్రిల్30: హోం ఓటింగ్ పకడ్బందీగా చేపట్టాలని ఏఆర్ఓలకు.. సికింద్రాబాద్ ఆర్డీఓ దశరథ్ సింగ్ రాథోడ్, ఖైరతాబాద్ తాసీల్దార్ నయీముద్దీన్ సూచించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పోస్టల్ బ్యాలెట్ కోసం దరఖాస్తు చేసుకున్న ఓటర్లకు మే 4,6 తేదీలలో హోం ఓటింగ్ చేపట్టనున్న నేపథ్యంలో ఎన్నికల అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. జూబ్లీహిల్స్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో పీడబ్ల్యూడీ ఓటర్లు, సీనియర్ సిటిజన్ ఓటర్లలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న 90 మందికి ఎన్నికల అధికారులు రెండు రోజులపాటు హోం ఓటింగ్ చేపట్టనున్నారు. ఆయా ఓటర్లకు ఇంటివద్దే పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ అమలుచేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.

ఓటు హక్కు వినియోగంపై అవగాహన

జూబ్లీహిల్స్,ఏప్రిల్30: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పిస్తూ వంద శాతం ఓటింగ్ నమోదుచేసేందుకు కృషి చేయాలని జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ అర్బన్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ యూసుఫ్‌గూడ డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ వెంకటకిషన్ రావు పేర్కొన్నారు. మంగళవారం స్లమ్ లెవల్ ఫెడరేషన్, సెల్ఫ్ హెల్ప్ గ్రూప్ సభ్యులకు 'స్వీప్' అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ ఆర్గనైజర్లు ప్రశాంత్, వెంకటయ్య, శ్రీనివాస రావు పాల్గొన్నారు.

మణికొండ, ఏప్రిల్ 30: ప్రజలంతా తమ ఓటు హక్కును సక్రమం గా వినియోగించుకోవడం బాధ్యతగా భావించాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎన్నికల నోడల్ అధికారి బి.శరత్‌చంద్ర అన్నారు. మంగళ వారం మణికొండలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లోని మహాత్మా గాంధీ పార్కులో ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వంశీ, శ్రీనివాస్ మనన్, ఆంజనేయులు, సభ్యులు కాంతారావు లక్ష్మణ్, దిలీప్ కక్కడ్ పాల్గొన్నారు.

ఓటర్ స్లిప్‌ల పంపిణీ..

బండ్లగూడ,ఏప్రిల్ 30: పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఓటింగ్ శాతం పెంచేందుకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఓటర్లకు ఓటు హక్కుపై అవగాహన కల్పిస్తున్నారు. ఇందులో భాగంగా రాజేం ద్రనగర్ సర్కిల్ పరిధిలో ఇంటింటికి తిరిగి ఓటర్లకు స్లిప్‌లు పంపిణీ చేశారు.

మతం పేరుతో ఓట్లడిగే బీజేపీని ఓడగొట్టాలి

ఖైరతాబాద్, ఏప్రిల్ 30 : మతం పేరుతో ఓట్లు అడిగే బీజేపీని ఈ ఎన్నికల్లో ఓడగొట్టాలని వక్తలు పిలుపునిచ్చారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ది జేఏసీ ఆఫ్ సెక్యూలర్ డెమోక్రటిక్ ఫ్రంట్, ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి, ఓటే నీడ్ గ్యారంటీ ఆర్గనైజేషన్ సంయుక్తాధ్వర్యంలో నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయా సం ఘాల ప్రతినిధులు జస్టిస్ చంద్రకుమార్, డాక్టర్ ఎంఎఫ్ గోపినాథ్, అబ్దుల్ మాజిద్ షోయబ్, సాగరా బేగంలు మాట్లాడుతూ.. దేశంలో బీజేపీ మత రాజకీయాలకు పాల్పడుతున్నదని, మతపరమైన విభజన ద్వారా లాభం పొందాలని చూస్తుందన్నారు. గడిచిన పది సంవత్సరాల్లో దేశంలో నిరుద్యోగం, మత ఘర్షణలు, దళితులపై దాడు లు పెరిగాయని, మహిళలకు రక్షణ కరువైందన్నారు. లోక్‌స భ ఎన్నికల్లో బీజేపీకి ప్రజలు గట్టిబుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

మాదిగలను వంచిస్తున్న బీజేపీ ..

ఖైరతాబాద్, ఏప్రిల్ 30 : వర్గీకరణ పేరుతో బీజేపీ ప్రభుత్వం పదేండ్లుగా మాదిగలను వంచిస్తున్నదని తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి అధ్యక్షుడు పోకల కిరణ్ అన్నారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కిరణ్ మాట్లాడుతూ.. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చాక దేశవ్యాప్తంగా దళితులపై దాడులు పెరిగాయని, అలాంటి పార్టీ వర్గీకరణ ఎలా చేస్తుందని ప్రశ్నించారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ బీజేపీకి వంతపాడటం విచారకరమన్నారు. కాంగ్రెస్ నాయకుడినని చెప్పుకుంటున్న మోత్కుపల్లి నరసింహులు సొంత పార్టీనే విమర్శించడం ఎంతవరకు సమంజసమన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో రాజలింగం, మల్లన్న, జ్ఞానేశ్వర్, కృష్ణ పాల్గొన్నారు.

రాడిసన్ హోటల్‌లో బ్రాస్‌లెట్ చోరీ

బంజారాహిల్స్, ఏప్రిల్ 30: బంజారాహిల్స్‌లోని రాడిసన్ హోటల్‌లో దిగిన ఓ మహిళ బ్రాస్‌లెట్ చోరీకి గురయింది. వివరాల్లోకి వెళ్తే..తమిళనాడు మధురైకి చెందిన మెహ్రూన్ ఇస్మాయిల్‌వారం క్రితం నగరానికి వచ్చి బంజారాహిల్స్ రోడ్ నం.4లోని రాడిసన్ బ్లూ హోటల్ లోని 427 గదిలో దిగారు. ఈనెల 27న బ్రేక్ ఫాస్ట్ కోసం కిందకు వెళ్లి వచ్చేసరికి లాకర్‌లో ఉంచిన బ్రాస్‌లెట్ కనిపించలేదు. దీంతో బాధితురాలు మంగళవారం బంజారాహిల్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అనుమానాస్పదస్థితిలో యువకుడు మృతి

వెంగళరావునగర్, ఏప్రిల్ 30 : ప్రియురాలితో కలిసి ఓయో లాడ్జిలో బస చేసిన యువకుడు అనుమానాస్పద స్థితిలో మృతి చెందాడు. ఎస్ఆర్‌నగర్ ఎస్ఐ శ్రావణ్‌కుమార్ వివరాల ప్రకారం.. జడ్చర్లకు చెందిన హేమంత్ (28).. అదే ప్రాంతానికి చెందిన యువతి (27)తో కలిసి సోమవారం నగరంలో ఓ శుభకార్యానికి హాజరైన తరువాత రాత్రి ఎస్ఆర్‌నగర్‌లోని ఓయో టౌన్‌హౌస్‌లో గది తీసుకుని ఉన్నారు. మద్యం సేవించిన హేమంత్ రాత్రి 2 గంటల ప్రాంతంలో బాత్రూంకు వెళ్లి రాకపోవడంతో యువతి వెళ్లి చూడగా అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. 108 అంబులెన్స్ సిబ్బంది వచ్చి పరిశీలించి మృతి చెందినట్లు ధ్రువీకరించారు.

పదిలో సత్తా చాటారు..

జి.గాయత్రి(9.0), సీహెచ్.కళ్యాణి(9.3)

బంజారాహిల్స్/జూబ్లీహిల్స్, ఏప్రిల్ 30 : పదవ తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు సత్తా చాటారు. ఖైరతాబాద్ జోన్ లోని 33 ప్రభుత్వ పాఠశాలల్లో 1,332 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 84.23 శాతంతో 1,122 మంది ఉత్తీర్ణులయ్యారు. జోన్ పరిధిలోని 5 పాఠశాలలు 100శాతం ఉత్తీర్ణత సాధించాయి. ఖైరతాబాద్‌లోని గవర్నమెంట్ ప్రాక్టీసింగ్ స్కూల్, పంజాగుట్ట పదవ స్కూల్, యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాలలో ఉర్దూమీడియం స్కూల్, బంజారాహిల్స్‌లోని గతి హైస్కూల్, ఉర్దూమీడియం స్కూల్ వందశాతం ఉత్తీర్ణత సాధించాయి. యూసుఫ్‌గూడ ప్రభుత్వ పాఠశాల ఉర్దూ మాధ్యమం విద్యార్థులు 9 మంది పరీక్షలకు హాజరై 100 శాతం ఉత్తీర్ణత సాధించారు. యూసుఫ్‌గూడ ఆంగ్ల మాధ్యమంలో 139 మందికి 114 మంది, తెలుగు మాధ్యమంలో 14 మందికి 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. యూసుఫ్‌గూడ పాఠశాలలో సీహెచ్.కళ్యాణి. 9.3 జీపీఏ, జి.గాయత్రి. 9.0 జీపీఏతో మెరిశారు. శ్రీరామ్‌నగర్ పాఠశాల ఆంగ్ల మాధ్యమంలో 55 మం దికి 48 మంది, తెలుగు మాధ్యమంలో 26 మందికి 18 మంది, బోరబండ ఆంగ్ల మాధ్యమంలో 234 మందికి 190 మంది.. తెలుగు మాధ్యమంలో 37 మందికి 29 మంది, జవహర్‌నగర్ ఉర్దూ మాధ్యమంలో 29 మందికి 24 మంది.. ఆంగ్ల మాధ్యమంలో 56 మందికి 53 మంది.. తెలుగు మాధ్యమంలో 16 మందికి 14 మంది.. ఎల్లారెడ్డిగూడ ఉర్దూ మాధ్యమంలో 22 మందికి 12 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. పరీక్షల్లో ఉత్తమ ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు జిల్లా ఉప విద్యాధికారి సామ్యూల్ రాజ్, ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలిపారు.

ఎన్‌బీటీనగర్ ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు మిఠాయిలు తినిపిస్తున్న ఉపాధ్యాయులు

రాజ్‌భవన్ హైస్కూల్‌లో..

ఖైరతాబాద్, ఏప్రిల్ 30 : పదో తరగతి పరీక్షల్లో రాజ్‌భవన్ హైస్కూల్ విద్యార్థులు ప్రతిభచాటారు. 129 మంది విద్యార్థుల్లో 123 మంది పాసై 95 శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎస్. శ్రీకాంత (9.8), కె. దీప్తి (9.7), ఎన్. స్వాతి (9.5), డి. సాయితేజ (9.3), ఎండి ఫేరోజ్, ఎన్. మానసా, జి. లలితా రాణి, బి. వేణుకుమార్, కె.శ్రీమహాలక్ష్మి, వి. జస్వంత్ గౌడ్ (9.2), ఎం. రూపేశ్ (9) జీపీఏ సాధించారు. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు అభినందించారు.

హిమాయత్‌నగర్ జోన్ పరిధిలో..



చరిత(10)

హిమాయత్‌నగర్, ఏప్రిల్ 30 : హిమాయత్‌నగర్ జోన్ పరిధిలోని 13 ప్రభుత్వ స్కూళ్లకు మూడు స్కూళ్లలో వంద శాతం ఫలితాలు వచ్చాయి. ఈ ఏడాది 533 విద్యార్థులు పరీక్షకు హాజరుకాగా 454 విద్యార్థులు ఉత్తీర్ణులైయ్యారు. హైదర్‌గూడలోని ప్రభుత్వ సెయింట్ పీటర్స్ ఉన్నత స్కూల్‌కు చెందిన బోనగాని చరిత 10 జీపీఏ, జీజీహెచ్ఎస్‌కు చెందిన ఎస్.లహరి(9.2)), హిమాయత్‌నగర్ జీబీహెచ్ఎస్ సీపీఎల్ విద్యార్థులు డి.మణికుమార్ (9.8), రఫత్ ఉన్నిసా (9.7)జీపీఏ సాధించారు. ఈ సందర్భంగా ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను జోన్ డిప్యూటీ వి ద్యాశాఖఅధికారి విజయలక్ష్మి అభినందించారు.

బోరబండ నాట్కో పాఠశాలలో..

విద్యాపాటిల్(9.7), సమీన్‌బేగం(9.7)

ఎర్రగడ్డ, ఏప్రిల్ 30: బోరబండ నాట్కో ప్రభుత్వోన్నత పాఠశాలలో 271 మంది బాలబాలికలకు 219 మంది ఉత్తీర్ణులయ్యారు. విద్యా పాటిల్, సమీన్ బేగంలు 9.7 జీపీఏ సాధించారు. 9–9.5జీపీఏ పొందిన వాళ్లలో అఫ్రీన్‌బేగం, ఆదిబాఅంజుమ్, అమృతవర్షిణి, అతియా, అరుణ, సాయినిఖిత, కె.స్నేహ, సిద్ధిఖానుస్రత్, బుష్రా, అక్బర్‌బాషా ఉన్నారు.

● వెంగళరావునగర్, ఏప్రిల్ 30: ఆశ్రయ్ ఆకృతి బధిర విద్యార్థులు పి.పవన్‌రెడ్డి, పి.రితిక్, ఎండీ షరీఫ్‌లు 8.8 జీపీఏ సాధించారు. పాఠశాల డైరెక్టర్ డీపీకే బాబు, అకాడమీ చైర్మన్ శశికళ విద్యార్థులను అభినందించారు.

● మణికొండ, ఏప్రిల్ 30: మణికొండ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 204 మంది విద్యార్థులకు 176 మంది ఉత్తీర్ణత సాధించారు. 86.27 శాతం ఉత్తీర్ణులు అయ్యారు. కుశ్వంత్ (10/10), భార్గవి, మిర్యామిలు (9.8/10), అలాగే 17 మంది విద్యార్థులు (9/10) జీపీఏ సాధించారు.

కుశ్వంత్(10), భార్గవి(9.8), మీర్యామి(9.8)

శంషాబాద్ మండలంలో..

హర్షిత(10.0), ప్రవళిక (10.0)

శంషాబాద్ రూరల్ : శంషాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 859 మంది విద్యార్థులకుగాను 722 మంది (84.5 శాతం) ఉత్తీర్ణత సాధించారు. తెలంగాణ మోడల్ పాఠశాలలో 100 మందికి 95 మంది, తెలంగాణ సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో 67 మందికి 63 మంది, జిల్లా పరిషత్ (బాలికల)122 మందికి 111, జిల్లా పరిషత్ తొండుపల్లి 52 మందికి 46, జిల్లా పరిషత్ నర్కూడ 102 మందికి 90 మంది, పెద్దతూప్ర 14 మందికి 12 మంది, కస్తూర్బా గాంధీ విద్యాలయంలో 40 మందికి 33 మంది, మల్కారంలో 17 మందికి 14 మంది, జిల్లా పరిషత్ బాలుర పాఠశాలలో 103 మందికి 82 మంది, పెద్దషాపూర్ 78మందికి 62 మంది, రామంజాపూర్ 18 మందికి 14 మంది, సాతంరాయి 17 మందికి 13 మంది, పాలమాకుల 50 మందికి గాను 34 మంది, చిన్న గోల్కొండ 79 మందికి 53 మంది పాసయ్యారు. పాలమాకులలోని తెలంగాణ మోడల్ పాఠశాలలో డి.హర్షిత, ప్రవళిక ఇద్దరు 10జీపీఏ సాధించి మండలంలో మొదటి స్థానంలో నిలిచారు.